కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -191 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 23-07-2026 గురువారం పేజీలు : 4

# బీఆర్ఎస్‌లో బలయ్యా

- ఉద్యమకారులకే తొలి ప్రాధాన్యం
- కమిటీ ఆలస్యం వద్దు
- గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- 1969 వీరులకు న్యాయం
- రేవంత్ నిర్ణయం స్వాగతం
- ఉద్యోగ నష్టాలకు పరిహారం
- మహిళలకు ప్రత్యేక గుర్తింపు
- పెన్షన్ అమలు చేయాలి

**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, గౌరవం కోసం తాను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో అంతర్గతంగా పోరాటం చేసి.. చివరికి రాజకీయంగా తీవ్రంగా నష్టపోయానని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి 57 పేజీల రిపోర్టును సమర్పించిన సందర్భంగా ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయకూడదని.. ఈ ఉద్యమకారుల గుర్తింపు కమిటీపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించాలని కోరారు.

అమరజ్యోతిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశానికి హాజరైన కల్వకుంట్ల కవిత.. ఉద్యమకారులను గుర్తించి గౌరవించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయడం స్వాగతించదగిన విషయమని పేర్కొన్నారు.

మిగతాది 2 లో..




## మరోసారి పార్లమెంట్ ముట్టడి యత్నం

- జంతర్ మంతర్‌లో హైటెన్షన్
- ధర్మేంద్ర రాజీనామాపై పట్టుదల
- వాంగ్‌చుక్ దీక్ష కొనసాగింపు
- పోలీసుల భారీ బందోబస్తు
- గాయపడిన యువతకు పరామర్శ
- కోచింగ్ సెంటర్లపై సీజేపీ ఫైర్



2 లో

**న్యూస్ డెస్క్, 21 జూలై (బిఎన్ఎస్):** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేందర్ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆదోళన మంగళవారం సైతం కొనసాగుతోంది. సోమవారం సీజేపీ ఇచ్చిన చలో పార్లమంట్ పిలుపు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసినా ఆందోళన కారులు వెనక్కి తగ్గడం లేదు. మంగళవారం మరోసారి పార్లమెంట్ ముట్టడికీ సేజీపీ ప్రయత్నించింది. పార్లమెంట్ వైపు వెళ్తున్న నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం పోలీసులు జరిపిన లాఠీచార్జిలో గాయపడిన యువతను మంగళవారం సీజేపీ నేతలు జంతర్ మంతర్ వద్దకు తీసుకువచ్చారు.

## వాంగ్‌చుక్‌కు సీజేపీ లేఖ

- ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచన
- ఉద్యమం ఆగదని సీజేపీ హామీ




2 లో

## చర్చకు సిద్ధమైన కేంద్రం

- నీట్‌పై కీలక ప్రకటన
- ధర్మేంద్ర రాజీనామా డిమాండ్
- పార్లమెంట్‌లో తీవ్ర దుమారం
- జంతర్ మంతర్ ఆందోళనలు
- రిజిజు స్పష్టమైన ప్రకటన
- యువత భవిష్యత్తుపై చర్చ



2 లో

**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ అంశం.. పార్లమెంట్ లోపల, బయట తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఈ క్రమంలో జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన కొనసాగిస్తుండగా.. లోక్ సభ రాజ్యసభలో విపక్ష పార్టీల ఎంపీలు నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చకు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీక్ ఘటనపై స్పందిస్తూ కీలక ప్రకటన జారీ చేసింది. లోక్ సభలో పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రం ప్రకటించింది.

## యోగిని చూసి నేర్చుకోండి



2 లో

- హత్యలకు అడ్డాగా తెలంగాణ
- కాంగ్రెస్‌పై రాజాసింగ్ విమర్శలు
- లా అండ్ ఆర్డర్ ప్రశ్నార్థకం
- హోంశాఖ మార్పులన్న సూచన
- పోలీసులకే సవాల్ పరిస్థితి
- మహిళల్లో పెరుగుతున్న భయం

## విద్యకు అండగా 'తల్లికి వందనం'




2 లో

- 42.7 లక్షల తల్లులకు భారీ ఊరట
- రూ.10,120 కోట్ల నిధుల విడుదల
- ప్రతి విద్యార్థికి రూ.13 వేల సాయం
- లోకేష్ చేతుల మీదుగా నిధుల విడుదల
- విద్యార్థుల చదువులకు ఆర్థిక బలం

## బీజేపీపై రేవంత్ ఘాటు విమర్శలు



2 లో

### కొడంగల్‌లో కుట్ర జరుగుతోంది

- బీఆర్ఎస్, బీజేపీపై సీఎం విమర్శలు
- ఓట్లు తొలగిస్తున్నారంటూ ఆరోపణ
- ఎస్ఐఆర్ ఫామ్ నింపిన సీఎం
- రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా
- 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి
- ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపు

2 లో

**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** ప్రధాని నరేందర్, కేంద్ర మంత్రి ధర్మేందర్ కలిసి ఈ దేశాన్ని లూటీ చేస్తున్నారని లక్షలాది మది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంటే ఈ దేశం చూస్తూ కూర్చోదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని హెచ్చరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నాపత్రాలను పల్లీబఠానీల్లా అమ్ముకున్నారని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని లేకుంటే సడక్ టు సంసద్ పోరాటం తప్పదన్నారు. ఈ పోరాటాన్ని తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్

- అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
- 43 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ఆమోదం
- తెలంగాణ రైతులకు కేంద్రం శుభవార్త
- సెప్టెంబర్ నుంచి వాహనాల ట్రాకింగ్ అమలు
- పీయూష్ గోయల్‌కు బండి సంజయ్ కృతజ్ఞతలు
- రైతుల ప్రయోజనాలకే కేంద్రం నిర్ణయం

2 లో

## అస్సాంలో వరదల బీభత్సం

- ఒక్కరోజే 21 మృతి
- 5.64 లక్షల బాధితులు
- 16 జిల్లాలు జలదిగ్బంధం
- నదులు ప్రమాదస్థాయిలో ప్రవాహం
- ఆర్మీ సహాయక చర్యలు
- పునరావాస కేంద్రాల ఏర్పాటు



2 లో

**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** భారతదేశంలో ఈశాన్య రాష్ట్రం అయిన అస్సాంలో గత మూడు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆకస్మిక వరదలు రావడంతో పరిస్థితులు అత్యంత భయాందోళన కారణంగా మారాయి. గత 24 గంటల్లో వరదల ధాటికి ఒక్కరోజే 21 మంది ప్రాణాలు కోల్పోవడంతో, ఈ ఏడాది వరదల్లో మరణించిన వారి మొత్తం సంఖ్య 31కి చేరినట్లు అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ వెల్లడించింది.

## హైదరాబాద్‌లో కరోనా కలకలం

- ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు
- తెలంగాణలో టెస్టులపై సందేహాలు
- హైదరాబాద్‌లో అనుమానాస్పద కరోనా మరణం
- ఒమిక్రాన్ వేరియంట్‌తో అప్రమత్తత
- టెస్ట్ కిట్ల కొరతపై ఆరోపణలు
- కరోనా పర్యవేక్షణ పెంచాలని డిమాండ్

2 లో

## నాలుగు నినాదాలకే పరిమితం

- వివాదాస్పద నినాదాలకు నో
- జంతర్ మంతర్‌లో క్రమశిక్షణకు పిలుపు
- దేశ వ్యతిరేక వ్యాఖ్యలకు హెచ్చరిక
- శాంతియుత ఉద్యమం కొనసాగించాలన్న సీజేపీ
- నిరసనకారులకు అశుతోష్ రంకా సూచనలు
- లక్ష్యసాధనే ఉద్యమం ఉద్దేశం

2 లో

BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్



# వాంగ్‌చుక్‌కు సీజేపీ లేఖ




**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** ఢిల్లీలో సీజేపీ తలపెట్టిన దీక్షలో పాల్గోని ఆమరణ నిరాహార దీక్షకు పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ దిగిన విషయం తెలిసింతే అయితే ఆయనను పోలీసులు ఆస్పత్రికి తరలించినప్పటకి దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆమరణ నిరాహార దీక్ష పై కాక్రోచ్ జనతా పార్టీ స్పందించింది. తక్షణమే నిరాహార దీక్షను విరమించాలని విజ్ఞప్తి చేస్తూ సీజేపీ ఆయనకు ఒక ప్రత్యేక లేఖను రాసింది. విద్యార్థుల కోసం, దేశ భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న త్యాగం కోట్ల మంది విద్యార్థులకు, యువతకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని సీజేపీ లేఖలో పేర్కొంది.

ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో, ముందుగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పార్టీ ప్రతినిధులు కోరారు. "మీరు దీక్ష విరమించినంత మాత్రాన ఈ పోరాటం ఆగిపోదు. విద్యార్థుల హక్కుల కోసం, న్యాయం కోసం మేం ఈ ఉద్యమాన్ని చివరి వరకు కొనసాగిస్తాం" అని సీజేపీ స్పష్టమైన వాగ్దానం చేసింది. వాంగ్‌చుక్ ప్రాణాలు దేశానికి ఎంతో విలువైనవని, ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దీక్షను విరమించాలని సీజేపీ కోరింది.

# బీజేపీపై రేవంత్ ఘాటు విమర్శలు

మొదటి పేజీ తరువాయి

ఈ పోరాటాన్ని తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అంశంలో తప్పు చేసిన నిందితులను జైల్లో పెట్టాల్సింది పోయి, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు దారుణంగా లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం పాశవిక చర్య అని మండిపడ్డారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆడపిల్లల దుస్తులు చింపేసి, వారిపై దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గాంధీ వారసులు, గాడ్సే వారసులకు మధ్య పోరాటం:

పార్లమెంట్‌లో నీట్ అక్రమాలపై చర్చకు పట్టుబడితే ఉభయసభలను వాయిదా వేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇవాళ జరుగుతున్న పోరాటం కేవలం కాంగ్రెస్, బీజేపీ మధ్య కాదని గాంధీ వారసులకు, గాడ్సే వారసులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని స్పష్టం చేశారు. దేశం కోసం ఇందిరా గాంధీ కుటుంబం ఎంతో రక్తం చిందించిందని, రాజీవ్ గాంధీ చివరి రక్తం బొట్టు వరకు దేశం కోసమే జీవించారని సీఎం అన్నారు. సోనియా గాంధీ ప్రధాని పదవినే త్యాగం చేశారని గుర్తుచేశారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీపై పోలీసులు దాడి చేస్తే రక్తాలు కారాయని, దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదన్నారు.

నాడు బీఆర్ఎస్ నేడు బీజేపీ:

గతంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్లోబరీనా అనే సంస్థ ఇంటర్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని సీఎం ఆరోపించారు. నాడు ఆ సంస్థ చేసిన పొరపాటు వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఇప్పుడు అదే సంస్థ కేంద్రంలోని సీబీఎస్ఈ పేపర్ల మూల్యాంకనంలో కూడా పొరపాట్లు చేసిందన్నారు. ఈ తప్పిదాలతో అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడ్డారని దేశంలో ఏ పరీక్ష జరిగినా దాని వెనుక ఒక కుంభకోణం ఉంటోందని ధ్వజమెత్తారు.

# కొడంగల్‌లో కుట్ర జరుగుతోంది



**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** బీఆర్ఎస్, బీజేపీ తప్పులు ప్రశ్నిస్తున్నానని కొడంగల్ లో నన్ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనన్నారు. నన్ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసినవాళ్ల ఓట్లు తొలగిస్తున్నారని, కొడంగల్‌లో నాపై కుట్రలు చేసినవాళ్లను ఇక్కడి ప్రజలు తిప్పికొట్టాలన్నారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి.. బుధవారం తన ఎస్ఐఆర్ ఫామ్ నింపి అధికారులకు ఇచ్చారు. అనంతరం కొడంగల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలను ఉద్దేశించి ప్రసంగించారు.

రోజుకు 18 గంటలు సరిపోవడం లేదు:

రాష్ట్రం కోసం రోజుకు 18 గంటలు పనిచేసినా నాకు సమయం సరిపోవట్లేదన్నారు. ప్రతిపేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామని కొడంగల్ లో 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఓటు లేని మనిషి చచ్చిపోయిన వారితో సమానం అన్నారు. ఓటరు జాబితాలో లేకపోతే ప్రభుత్వ పథకాలు రావని చెప్పారు. అందువల్ల అందరూ ఎస్ఐఆర్ నింపి ఓటు హక్కును కాపాడుకోవాలన్నారు.

# నాలుగు నినాదాలకే పరిమితం




**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా సాగుతున్న విద్యార్థుల ఆందోళనలో భాగంగా వివిధ సంఘాల నేతలు చేస్తున్న నినాదాలు తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నాయి. దీంతో అప్రమత్తం అయిన సీజేపీ నేతలు ఎలాంటి దేశ వ్యతిరేక, వివాదాస్పద నినాదాలు, వ్యాఖ్యలకు తావివ్వకూడదని అధికార ప్రతినిధి అశుతోష్ రంకా నిరసనకారులకు స్పష్టమైన పిలుపునిచ్చారు. తమ శాంతియుత పోరాటం పై ప్రతికూల ముద్ర వేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందువల్ల ఆందోళనకారులు అత్యంత సంయమనంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. నిరసన ప్రదర్శన లో పాల్గొంటున్న వారంతా కేవలం నాలుగు ప్రధాన నినాదాలకే కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. 'భారత్ మాతా కీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్', 'జై భీమ్', 'ధర్మేంద్ర ప్రధాన్ ఇస్తీఫా దో' (ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి) అనే నినాదాలు మాత్రమే చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇతర ప్రతికూల, అవాంఛనీయ నినాదాలను తాము సహించేది లేదని, లక్ష్యసాధన దిశగా క్రమశిక్షణతో పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా నిరసన కారులకు వెల్లడించారు.

# చర్చకు సిద్ధమైన కేంద్రం

మొదటి పేజీ తరువాయి

అయితే ప్రతిపక్ష పార్టీలు మాత్రం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో లోక్ సభ మధ్యాహ్నం 2 రెండు గంటల వాయిదా పడింది.

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన

లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "నీట్ పేపర్ లీక్ విషయంపై చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని మేము మూడు రోజులుగా చెబుతూనే ఉన్నాము. చర్చలు నిబంధనల ప్రకారమే జరగాలని మొదటి రోజు నుంచే చెబుతున్నాము. చర్చ ఎప్పుడు జరగాలి, ఎంతసేపు జరగాలి, ఏ నిబంధనల ప్రకారం జరగాలి అనే విషయాలను అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో మాట్లాడిన తర్వాతే నిర్ణయించాలి. నీట్ పేపర్ లీక్ విషయంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ దేశ యువత భవిష్యత్తు కోసం ఒక నిర్మాణాత్మక చర్చ జరగాలి – ప్రభుత్వం కోరుకుంటున్నది ఇదే." అని ఆయన తేల్చి చెప్పారు.

# విద్యకు అండగా 'తల్లికి వందనం'




**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం నిధులను విడుదల చేసింది. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే నిధులను జమ చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 42.70 లక్షల మంది తల్లుల బ్యాంక్ ఖాతాల్లో మొత్తం రూ.10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తుంది. అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13,000 చొప్పున చేరుతుండగా, ఈ ఆర్థిక సహాయ ప్రక్రియ ఈ నెల 24 వరకు కొనసాగనుంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ "పిల్లలే మన సంపద, వారి చదువులే తరగని ఆస్తి" అని పేర్కొన్నారు. గతంలో లాగా కాకుండా, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ పథకం ప్రయోజనాలను అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న దాదాపు 67.47 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని, పిల్లలను చదివిస్తున్న ప్రతి తల్లికీ తన హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# యోగిని చూసి నేర్చుకోండి



**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** తెలంగాణ హత్యలకు అడ్డాగా మారిందని, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ ను చూసి నేర్చుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. మీర్ పేట్‌లో రౌడీషీటర్ సూరి హత్య కేసులు సంచలనంగా మారిందన్నారు. అఫ్రోజ్ అనే రౌడీషీటర్ సూరి అనే రౌడీషీటర్ ను హత్య చేసి తన స్నేహితులకు ఇన్ స్టాలో వీడియో కాల్ చేసి మాట్లాడాడని అన్నారు. ప్రతివారం ఓల్డ్ సిటీలో ఒక హత్య జరుగుతుందని ఇప్పుడు న్యూ సిటీలోనూ హత్యలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత వందల హత్యలు జరిగాయని అన్నారు.

అసలు క్రైమ్ కంట్రోల్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద ఏదైనా యాక్షన్ ఉందా అని ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయాలి అంటే ముందు రేవంత్ రెడ్డి తన వద్ద ఉన్న హోంశాఖను ఎవరైనా మంచి వ్యక్తి ఇవ్వాలని సూచించారు. హత్యలు చేసి పోలీసులకే సవాల్ విసిరే పరిస్థితి రాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, వ్యాపారులు బయటకు రావాలి అంటేనే బయపడిపోతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి యోగి ఆదిత్యానాథ్ ను కలసి లా అండ్ ఆర్డర్ ఎలా కంట్రోల్ చేస్తున్నారో తెలుసుకుని రావాలని సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్




**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం శుభార్త చెప్పింది. రాష్ట్రంలో అదనంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రబీ సీజన్ కు సంబధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు(బియ్యం రూపంలో) పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనా ప్రకారం మొత్తం 43 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వాహనాల లొకేషన్ ట్రాకింగ్ ను సెప్టెంబర్ నాటికి పూర్తిగా అమలు చేయాలని నిర్ణయించింది. వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం పార్లమెంట్ లో పీయూష్ గోయల్ ను కలిసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో కరోనా కలకలం




**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. జూలై 1 నుండి ఇప్పటి వరకు దేశంలో మూడు వందలకు పైగా కేసులు నమోదయ్యాయి. మరోవైపు పక్కరాష్ట్రం ఏపీలోనూ కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. మంగళవారం ఒక్కరోజే ఏడు కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు ఏపీలో కరోనాతో నలుగురు మరణించారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తై టెస్టుల సంఖ్య పెంచింది. దగ్గు, జలుబు, జ్వరం లాంటి లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్నవారికి టెస్టులు నిర్వహించి పాజిటివ్ వచ్చినవారిని ఐసోషలేషన్‌లో చికిత్స అందిస్తున్నారు. రాష్ట్రంలో వస్తున్న కేసులకు ఒమిక్రాన్ వేరియంట్ కారణమని నిర్ధారించారు. ఇదిలా ఉంటే తెలంగాణలోనూ కరోనా వైరస్ సైలెంట్ గా పాకుతుందనే అనుమానాలు మొదలయ్యాయి.

గతనెల హైదరాబాద్ లోని తార్నాకకు చెందిన 38ఏళ్ల మహిళ దగ్గు, జలుబు,జ్వరంతో బాధపడుతూ సిటీ స్కాన్ చేయించుకోగా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని వైద్యులు గుర్తించారు. వెంటనే ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించగా ఆమె కొన్ని గంటల్లోనే మరణించారు. రిపోర్టులు పరిశీలించిన ఓ ప్రభుత్వ వైద్యుడు కోవిడ్ కారణంగానే ఆమె మరణించిందని నిర్ధారించారు. గత నెలలోనే గాంధీ ఆస్పత్రిలోనూ ఓ కరోనా కేసు నమోదైంది. అయితే పక్కరాష్ట్రంలో కేసులు పెరుగుతున్నా తెలంగాణలో కరోనా కేసుల సంఖ్యపై క్లారిటీ లేకపోవడానికి కారణం టెస్టులు చేయకపోవడమే అనే ప్రచారం జరుగుతోంది.

జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలతో చాలా మంది ప్రభుత్వం, ప్రైవేట్ ఆస్పత్రులకు వస్తున్నప్పటికీ టెస్టులు నిర్వహించకపోవడం వల్లనే కరోనా బయటపడటంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లే కేసులు ఉన్నప్పటికీ ప్రజారోగ్యవిభాగం కరోనా కేసుల సంఖ్య సున్నా చూపిస్తోందని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కిట్లు లేకపోవడం వల్లనే టెస్టులు నిర్వహించడంలేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. కరోనా ప్రభావం లేకపోవడంతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం టెస్టు కిట్లు, మాస్కులు, శానిటైజర్లు కొనుగోలు నిలిపివేసినట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఒకవేళ కరోనా విజృంభిస్తే పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఆరోగ్యశాఖ కరోనా టెస్టు కిట్లను అందుబాటులోకి తెచ్చి టెస్టులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# అస్సాంలో వరదల బీభత్సం



**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** భారతదేశంలో ఈశాన్య రాష్ట్రం అయిన అస్సాంలో గత మూడు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆకస్మిక వరదలు రావడంతో పరిస్థితులు అత్యంత భయాందోళన కారణంగా మారాయి. గత 24 గంటల్లో వరదల ధాటికి ఒక్కరోజే 21 మంది ప్రాణాలు కోల్పోవడంతో, ఈ ఏడాది వరదల్లో మరణించిన వారి మొత్తం సంఖ్య 31కి చేరినట్లు అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల్లో దాదాపు 5.64 లక్షల మంది ప్రజలు భారీ వర్షాలతో ఏర్పడిన వరదలకు బాధితులుగా మారారని అర్ధరాత్రి విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో స్పష్టం చేశారు.

ఈ వరద ప్రభావం తీవ్రంగా ఉన్న శివసాగర్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో అత్యధికంగా 13 మంది మరణించగా, చరాయిదేవ్‌లో 5, గోలాఘాట్‌లో ఇద్దరు, జోర్‌హాట్‌లో ఒకరు మృతి చెందారు. నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో వందలాది గ్రామాలు నీటమునిగాయి. సమాచార, రవాణా వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# బీఆర్ఎస్‌లో బలయ్యా

మొదటి పేజీ తరువాయి





అయితే కేవలం కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని ఉద్యమకారులకు న్యాయం చేయాలని సూచించారు. కమిటీ కాలయాపనకు వేదిక కాకూడదని.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులతో కలిసి భుజం, భుజం కలిపి పోరాడిన తాను.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఉద్యమకారులకు జరుగుతున్న అన్యాయంపై పార్టీ అంతర్గత వేదికల్లో ప్రశ్నించినట్లు కవిత చెప్పుకొచ్చారు. అదే కారణంగా తాను బీఆర్ఎస్‌లో బలైన వ్యక్తిని అని వ్యాఖ్యానించారు. తన మాటల వల్ల ఉద్యమకారులకు మేలు జరిగితే అది తన జీవితానికి ధన్యమని భావిస్తానని వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వతంత్ర సైనిక్ సమ్మాన్ యోజన, హైదరాబాద్ లిబరేషన్ ఉద్యమానికి సంబంధించిన నిబంధనలను.. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. గోవా, దాద్రా నగర్ హవేలి, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఉద్యమకారులకు పెన్షన్లు అందిస్తున్నారని గుర్తుచేశారు. జార్ఖండ్ తరహాలో తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి గౌరవించాలని కోరారు.

1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారిని గుర్తించి వారికి ప్రయోజనాలు కల్పించాలని కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైలుకు వెళ్లినవారు, ఎఫ్ఐఆర్‌లు, ఛార్జిషీట్లు ఎదుర్కొన్న ఉద్యమకారులను ఆలస్యం చేయకుండా గుర్తించాలని తెలిపారు. అలాగే ఉద్యమంలో పాల్గొన్న మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉద్యమం కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని.. ఉద్యమకారులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారత విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది.. విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు



**న్యూస్ డెస్క్, 22 జూలై (బిఎన్ఎస్):** నీట్ అక్రమాలకు నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ శాంతియుతంగా చేపట్టిన 'సంసద్ చలో' నిరసన ప్రదర్శనలో విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన దమనకాండపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై, పోలీసుల వైఖరిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దాడికి సంబంధించిన వీడియో దృశ్యాలను రాహుల్ గాంధీ మీడియా వేదికగా ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థుల విషయంలో అసలు ఈ దేశంలో ఏం జరుగుతోందని ప్రశ్నించారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుకోవడం తప్పా..? శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై ఈ స్థాయిలో లాఠీఛార్జ్ చేయడం హేయమైన చర్య కాదా.. అని మండిపడ్డారు.

152 పేపర్లు లీక్.. 7.5 కోట్ల మందిపై ప్రభావం

దేశంలో అసలు సరైన విద్యా వ్యవస్థే లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 152 ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, దీనివల్ల దాదాపు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతిందని ధ్వజమెత్తారు. భారత విద్యావిధానాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో మధ్యతరగతి కుటుంబాలకు విద్య అనేది అత్యంత భారంగా మారిందని, విద్యార్థుల ఆవేదనను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని ఎద్దేవా చేశారు. 'నీట్' పరీక్షల నిర్వహణ కోసం రూ.1.52 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, పరీక్షల నిర్వహణలో అడుగడుగునా నిర్లక్ష్యమే కనిపిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టి విద్యా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

పరీక్షల్లో పారదర్శకత లేకపోతే ఎలా?

ఇక నీట్ రాసే ఒక్కో విద్యార్థికి ఏడాదకి రూ.1.32 లక్షల ఖర్చు అవుతోందని రాహుల్ గాంధీ అన్నారు. పైగా దేశ యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని.. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలు నాశనం చేస్తున్నారని కేంద్రంపై ఆయన మండిపడ్డారు. మరోవైపు దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగిందని.. మన పరిశ్రమలు మూతపడుతున్నాయని కామెంట్ చేశారు. బ్యాంకులను బాడా వ్యాపారులు లూఠీ చేస్తున్నారని, ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలోని ఉద్యోగాలు కూడా గల్లంతవుతున్నాయని అన్నారు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య విద్యార్థులు రాసే పరీక్షల్లో పారదర్శకత లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. విద్యా శాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని, ఆయన రాజీనామా చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరకుకుంటుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రధాని మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ అన్నారు.

# సర్వేపల్లి ఎమ్మెల్యే శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డినివాసంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



నెల్లూరు జిల్లా నెల్లూరు (బిఎన్ఎస్): –నెల్లూరు నగరంలో సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై నేతలతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవడం వంటి అంశాలపై సమావేశంలో అభిప్రాయాలను పంచుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

# శ్రీవారికి విశేష పూజలు



నెల్లూరు జిల్లా రాపూరు (బిఎన్ఎస్): –ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలంలోని పెంచలకొన క్షేత్రంలో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీ నరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు శ్రీవార్ల స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం నాలుగు గంటలకు అభిషేకం, చందనలంకారం తొమ్మిది గంటలకు నరసింహయోగం అనంతరం నిత్యకళ్యాణమండపంలో శ్రీవార్లకు కళ్యాణమహోత్సవం నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీవారికి బంగారు గరుడ వాహనంపై దేవస్థానం ఈ. ఓ.కె.జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రాలతో మంగళ వాయిద్యలతో భక్తులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా వైభవంగా నిర్వహించారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాపోటీల గోడపత్రాల ఆవిష్కరణ.!




బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 22: కడప నగరం బిల్టప్‌లోని టీడీపీ కార్యాలయంలో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాపోటీల గోడపత్రాలను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగే అమరావతి ఛాంపియన్ షిప్ 2026 లో కమలాపురం నియోజకవర్గ క్రీడాకారులు సత్తా చాటాలని ఆకాంక్షించారు. అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీలలో కమలాపురం నియోజకవర్గ క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకొని ఆగస్టు 6 న సీఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలలో పాల్గొనాల్సిందిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గౌస్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, కౌన్సిలర్ బాబుల్, కొత్తురు కిషోర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కోసం జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్(JPF) ఆవిర్భావం



నెల్లూరు జిల్లా నెల్లూరు(బిఎన్ఎస్): – నెల్లూరు జిల్లాలో జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు నియంత్రించేందుకు, ప్రశ్నించేందుకు జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్(JPF) ఆవిర్భావంనిర్వహించారు. నెల్లూరులోని కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ హోటల్ లో జరిగిన సమావేశం లో నెల్లూరు జిల్లా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు తో కూడిన జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్సును అనే కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, దీనికోసం ప్రత్యేకమైన నియమ నిబంధనలతో కమిటీని యూనియన్లకు అతీతంగా అన్ని యూనియన్ల సభ్యులు కలిసి ఈ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు దీనికి. గౌరవాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు డెక్కన్ క్రానికల్ కరస్పాండెంట్ పి..రాజశేఖర్, కన్వీనర్ గా ఛానల్ 9 యం.డి.జి.జయరాజు, కో కన్వీనర్లుగా విశాలాంధ్ర బ్యూరో దయాశంకర్, హెచ్.యం.టి.వి. బ్యూరో ఇంచార్జ్ నరసింహులు,99TV బ్యూరో ఇంచార్జ్,మురళీకృష్ణ, వార్త జిల్లా ఇంచార్జ్ నరేంద్ర, N3 ఛానెల్ MD సునీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ సభ్యులుగా ప్రింట్ & ఎలక్ట్రానిక్ జిల్లా ఇంచార్జ్ లు గా కొనసాగనన్నారు,

రానున్న రోజుల్లో ఈ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ జిల్లాలో ఏ జర్నలిస్టుల కైనా అన్యాయం జరిగినా,అది జర్నలిజానికి సంబంధించినదైతే కచ్చితంగా దీనిపై పోరాటం చేస్తుంది, ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తో పాటు కన్వీనర్, కో కన్వీనర్ లు, కమిటీ సభ్యులు కూడా తమ JPF కార్యాచరణ ను తెలియజేశారు, రానున్న రోజుల్లో జిల్లాలో జేపీఎఫ్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ఇటీవల నెల్లూరు లో ఆత్మహత్యకు పాల్పడిన జర్నలిస్ట్ దినేష్ కు JPF సంతాపం తెలియచేసింది.

# ట్రాఫిక్ పోలీసుల విధులకు అడ్డం.. డాక్టర్, కుమారుడిపై కేసు





హైదరాబాద్, జూలై 22: నల్లగండ్ల ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో వర్షపు నీటి నిల్వ కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే క్రమంలో ట్రాఫిక్ పోలీసుల అధికారిక విధులకు ఆటంకం కలిగించిన ఆరోపణలపై డా. శరత్ బాబు, ఆయన కుమారుడిపై కేసు నమోదు చేశారు. ఫిర్యాదు మేరకు, జూలై 20న ఉదయం ట్రాఫిక్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్ కొల్లూర్ నల్లగండ్ల ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తుండగా, రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకురావడానికి హైడ్రా సిబ్బందితో కలిసి ఫుట్‌పాత్ వద్ద మూసుకుపోయిన మట్టిని తొలగించి నిల్వ నీటిని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి మళ్లించే ప్రయత్నం చేశారు. అయితే ఆ స్థలం యజమాని డా. శరత్ బాబు, ఆయన కుమారుడు అక్కడికి చేరుకుని నీటిని తమ స్థలంలోకి వెళ్లనీయకుండా అడ్డుకోవడంతో పాటు, విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులను అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డుపై నిలిచిన నీరు వెళ్లకుండా మట్టిని వేసి అడ్డుకోవడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఆరోపించారు.

మరోసారి జూలై 22న ఉదయం కూడా నిల్వ నీటిని తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తుండగా, డా. శరత్ బాబు అక్కడికి వచ్చి "నేనెవరో తెలుసా?" అంటూ అధికారుల విధుల్లో జోక్యం చేసుకుని పనులను అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఫిర్యాదుదారుడు తన అధికారిక విధులు నిర్వర్తించకుండా నిరంతరం ఆటంకాలు సృష్టించడమే కాకుండా, నిల్వ నీటిని తొలగించేందుకు వచ్చిన హైడ్రా సిబ్బంది విధులను కూడా అడ్డుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా డా. శరత్ బాబు, ఆయన కుమారుడిపై సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీ బదిలీలు

## 16 మంది చైన్‌మెన్లు, వార్డు అధికారులకు కొత్త పోస్టింగ్‌లు... తక్షణమే అమల్లోకి ఉత్తర్వులు


PROCEEDINGS OF THE COMMISSIONER
CYBERABAD MUNICIPAL CORPORATION
Present: G Srijana I.A.S.,
Commissioner, CMC
Proc.No. E-409136-1/TPS/HO/CMC/2026 [illegible] Dt: 22/07/2026.
Sub: CMC – Establishment - Town Planning Section – Transfers and postings of Chainmans / Ward Officers working in Town Planning Section – Orders issued – Reg.
@@@
ORDER:
The following transfers and posting of Chainmen / Ward Officers working in Town Planning Section of CMC are hereby ordered with immediate effect in the interest of administration:
1. Sri Lachaiah, Chainmen presently working in Circle No.46 is transferred and posted to Circle No 47, Ameenpur
2. Sri Lingam, Chainmen presently working in Circle No.48 is transferred and posted to Circle No 53, Moosapet
3. Sri Karan, Chainmen presently working in Circle No.48 is transferred and posted to Circle No 45, Narsingi
4. Sri P. Kumaraswamy, Chainmen presently working in Circle No.50 is transferred and posted to Circle No 49, Serilingampally
5. Sri C Nagaiah, Chainmen presently working in Circle No.52 is transferred and posted to Circle No.51, Allwyn Colony,
6. Sri Mohammed, Chainmen presently working in Circle No.53 is transferred and posted to Circle No.54, Chintal
7. Sri Mallesh, Chainmen presently working in Circle No.54 is transferred and posted to Circle No.50, Madhapur
8. Sri D Ilaiah, Chainmen presently working in Circle NO.55 is transferred and posted to Circle No.52, Kukatpally
9. Sri Md Rafath, Chainmen presently working in Circle No. 55 is transferred and posted to Circle No.59, Dundigal
10. Sri Raziuddin, Chainmen presently working in Circle No.57 is transferred and posted to Circle No.56, Kompally
11. Sri Harish Kumar, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.60, Medchal
12. Sri Srikanth Naik, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.57, Gajularamaram
13. Sri Srikanth Goud, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.55, Jeedimetla
14. Sri Venkat Rao, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.48, Miyapur
15. Sri D Madhu, Ward Officer presently working in Circle No.60 is transferred and posted to Circle No.58, Nizampet
16. Sri Mohan, Chainmen presently working in Circle No.49 is transferred and posted to Circle No.46, Patancheru
The above officials shall be relieved immediately with instructions to report their new places of posting without fail. The receiving offices shall report their joining to the competent authority.
These orders shall come into force with immediate effect.
COMMISSIONER
Cyberabad Municipal Corporation
To
The individuals
Copy to the concerned Dy. Commissioners for relieving / accepting the individuals
Copy to Zonal Commissioners, CMC for information
Digitally signed by
SRIJANA GUMMALLA
Date: 20-07-2026

సైబరాబాద్, బిఎన్ఎస్: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ ఎత్తున పరిపాలనా బదిలీలు చోటుచేసుకున్నాయి. కమిషనర్ జి. సృజన, ఐఏఎస్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మొత్తం 16 మంది చైన్‌మెన్లు, వార్డు అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కల్పించారు. ఈ బదిలీలు తక్షణ ప్రభావంతో అమల్లోకి వచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం, ఎల్. లచ్చయ్య, లింగం, కరణ్, పి. కుమారస్వామి, సి. నాగయ్య, ఎం. మోహన్, మల్లేశ్, డి. ఐలయ్య, ఎం. రఫత్, రజియుద్దీన్, హరీష్ కుమార్ తదితర చైన్‌మెన్లను వివిధ సర్కిళ్లకు బదిలీ చేశారు. అలాగే శ్రీకాంత్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, వెంకటరావు, డి. మధు, మోహన్ అనే వార్డు అధికారులకు కూడా కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు.

బదిలీ అయిన అధికారులు వెంటనే ప్రస్తుత బాధ్యతల నుంచి రిలీవ్ అయి, కొత్త విధుల స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ ఆదేశించారు. సంబంధిత డిప్యూటీ కమిషనర్లు అధికారులు సకాలంలో రిలీవ్ అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కొత్త స్థానాల్లో విధుల్లో చేరినట్లు నిర్ధారించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో సీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో పరిపాలనా పునర్వ్యవస్థీకరణకు ఈ బదిలీలు కీలకంగా మారాయి.

# చిన్నారిపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 3 ఏళ్ల జైలు




హైదరాబాద్, జూలై 22: చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి రాజేంద్రనగర్‌లోని ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. మాధాపూర్ పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుడి నేరం రుజువు కావడంతో ఈ మేరకు తీర్పు వెలువడింది.

2020లో మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 1090/2020 (ఎస్సీ నెం. 143/2021)లో నిందితుడు కపరపు బాబురావు (46)పై ఐపీసీ సెక్షన్ 354–ఏతో పాటు పోక్సో చట్టం సెక్షన్ 7 రీడ్ విత్ 8 కింద విచారణ జరిగింది.

రాజేంద్రనగర్ ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితుడిని దోషిగా తేల్చి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,000 జరిమానా విధించారు. అదేవిధంగా బాధిత చిన్నారికి రూ.50,000 పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి, దర్యాప్తు అధికారి డబ్ల్యూఎస్ఐ కె. హారిక, మాధాపూర్ ఎస్‌హెచ్‌వో కె.వి. సుబ్బారావు, కోర్టు డ్యూటీ అధికారులు, సమన్ల అధికారి, లైజన్ అధికారి సమన్వయంతో నిందితుడికి శిక్ష పడేలా కీలకంగా వ్యవహరించారు. పోలీసుల సమర్థ దర్యాప్తు, బలమైన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడికి శిక్ష ఖరారైంది.

# కోటప్పకొండ హుండీ ఆదాయం రూ.1.09 కోట్లు



ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో 155 రోజుల హుండీ లెక్కింపులో మొత్తం రూ.1,09,13,870 ఆదాయం లభించింది. ఇందులో ప్రధాన హుండీ ద్వారా రూ.1,03,99,937, అన్నదాన హుండీ ద్వారా రూ.5,13,934 వచ్చాయి. అలాగే 43 గ్రాముల బంగారం, 360 గ్రాముల వెండి, 7 అమెరికన్ డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు లభించాయి. గత ఏడాదితో పోలిస్తే రూ.27,08,124 అధిక ఆదాయం నమోదైనట్లు ఈవో డి. చంద్రశేఖరరావు తెలిపారు.

# కోవిడ్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ పి.ఓబులేసు సూచన



బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 22: మైదుకూరునియోజకవర్గం.. చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ఇంటింటి జ్వరాల సర్వే,లార్వా సర్వే ఏడు సచివాలయాలలో నక్కల దిన్నె వైద్యాధికారి డాక్టర్ పి ఓబులేసు ఆధ్వర్యంలో సర్వేలు జరిగాయి. ఈ మేరకు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అల్లాడుపల్లి, అయ్యవారిపల్లి, పెద్దగురువలూరు , చిన్నగురువ లూరు, లక్ష్మీపేట,వెదురూరు, ఎన్.ఒబాయపల్లె సచివాలయాల పరిధిలో యంఎల్ హెచ్పిలు, ఎఎన్ యంలు, మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించడం, దోమల లార్వా ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించడం, ప్రజలకు అవగాహన కల్పించడం చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, వెదురూరు లో నిర్వహించిన 104 వైద్య శిబిరం నిర్వహించిన తర్వాత, అనంతరం తూర్పు అనంతపురం గ్రామాన్ని సందర్శించి సర్వేలో పాల్గొన్నారు. ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉంచిన డ్రమ్‌లు, ఇతర పాత్రలను పరిశీలించి, వీధుల్లో నిల్వ ఉన్న నీటిలో పారిశుద్ధ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.ఓబులేసు

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అయితే అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా నక్కలదిన్నె. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని సూచించారు.

అలాగే కోవిడ్ వ్యాప్తిని నివారించేందుకు ప్రజలు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు లేదా లక్షణాలు ఉన్నప్పుడు మాస్క్ ధరించడం, చేతులు శుభ్రం చేసుకోవడం, లేదా శానిటైజర్ ఉపయోగించడం, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు ముక్కు, నోటిని రుమాలు లేదా మోచేతితో కప్పుకోవడం, అనారోగ్య లక్షణాలు ఉంటే ఇతరులతో సన్నిహితంగా మెలగకుండా ఉండడం, గదుల్లో తగిన గాలి, వెలుతురు ,ప్రసరణ ఉండేలా చూసుకోవడం, వృద్ధులు, గర్భిణీలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారు కోవిడ్ టీకా, బూస్టర్ డోసులు తీసుకోవడం కూడా రక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ కాకుండా చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా , జె ఇ, బోదకాలు, వంటి వ్యాధులను కూడా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య సూపర్ వైజర్ ప్రసాద్, యం ఎల్ హెచ్ పి కీర్తి, ఎ ఎన్ యం ఆరోగ్య మేరీ ఆశా కార్యకర్త జయమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడీతో బాబు భేటీ



పార్లమెంట్ హౌస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని కలిసి ఆగస్ట్ 1వ తేదీన జరిగే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. ఈ భేటీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా కమ్యూనిటీ పోలీసింగ్ అమలు




నల్లగొండ (బిఎన్ఎస్): ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే స్వీకరించి చట్టబద్ధంగా పరిష్కరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.. నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్ పరిధిలోని చందం పేట లో జిల్లా ఎస్పీ పర్యటించారు.. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు ను పరిశీలించిన అనంతరం పలు గ్రామాలు తిరుగుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ గ్రామస్థులతో మరింత సమన్వయంతో పనిచేస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెంపొందించడం ద్వారా నేరాల నియంత్రణకు సమర్థవంతమైన సహకారం అందుతుందని తెలిపారు..

# కమలాపురంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం

## కూటమి రెండేళ్ల పాలన నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం గురించి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో తెలపండి. ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి




బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 22: కమలాపురం నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, మరియు ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ హిమబిందు హాజరై నాయకులకు, కార్యకర్తలకు పలు కీలక సూచనలు మరియు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కూటమిపాలన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికీ వివరించాలని పిలుపునిచ్చారు. అలాగే మై టిడిపి యాప్ వినియోగంలో పార్టీ కార్యక్రమాలు మరియు ప్రచార వివరాల సమాచారాన్ని మై టిడిపి యాప్‌లో ఏ విధంగా అప్‌లోడ్ చేయాలో ఇన్చార్జీలకు స్పష్టంగా వివరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

షాబాద్, జూలై 22: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్(ప్రమాద బీమా)సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ ...మండల



స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ల సూచనల మేరకు ఈ నెల 20 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత0గా పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ, మండల కమిటీలను ఈ సందర్భంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి, లీగల్ సెల్ ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో చేవెళ్ల నియోజకవర్గంలో హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, రమేష్,ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్,చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డిమోని యాదయ్య, షాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పోనమోని రమేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, కరుణాకర్ చారి, మల్లేష్ తదితరులున్నారు.

నూతన అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్ షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటీ మండల అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా నాగని రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కడమంచి నర్సింలు, ఉప్పు శ్రీనివాస్, పోనమోని వెంకటేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా బర్క నరేందర్, ముక్కు లక్ష్మణ్, జానంపేట శివరాజ్ గౌడ్, కోశాధికారిగా పూర్ణచందర్ గుప్తా, ఈసీ మెంబర్లుగా చిలకమర్రి అనిల్, రాజేష్, మధు, రాజేందర్, రవి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయ సంస్థలో దాశరథి జయంతి వేడుకలు ..



నల్లగొండ (బిఎన్ఎస్): దాశరథి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి అని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్ అన్నారు.. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రముఖ తెలుగు కవి, గేయకారుడు దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహాకవి అని అన్నారు. “నా తెలంగాణ కోటి రతనాల వీణ” అంటూ తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలుచుకుని ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప ప్రజాకవి అని పేర్కొన్నారు. యువత దాశరథి రచనలను చదివి ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా

# సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్‌పై సైబరాబాద్ సీపీ సమీక్ష

బిఎన్ఎస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్,. అధ్యక్షతన బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, కీలక సమాచార సేకరణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి వాటి వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.

ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి, ఇప్పటికే ఉన్న కెమెరాలను పోలీసు పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో “నేను సైతం” కార్యక్రమం ద్వారా మరిన్ని సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

అదేవిధంగా, చాలా చోట్ల మరుగున పడిన డీవీఆర్ (DVR) ఆధారిత సీసీటీవీ వ్యవస్థలను ఆధునిక ఎన్‌వీఆర్ (NVR) సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేసే అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. కమిషనరేట్ వ్యాప్తంగా డీవీఆర్ వ్యవస్థలను దశలవారీగా ఎన్‌వీఆర్ విధానానికి మార్చేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, పోలీస్ స్టేషన్ల నుంచి ప్రధాన కంట్రోల్ సెంటర్ వరకు నెట్‌వర్క్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ నెట్‌వర్క్‌ను సెంట్రల్ కంట్రోల్ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఫుటేజీ నిల్వ, అవసరమైన సమయంలో ఆధారాల సేకరణ, విశ్లేషణ మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు.

సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెండర్లు కెమెరాల నిర్వహణ, సాంకేతిక లోపాల పరిష్కారం, సేవల నిరంతర అందుబాటుపై పూర్తి బాధ్యత వహించాలని సీపీ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ వినియోగం, కెమెరాల నిర్వహణపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించాలని సూచించారు.

సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, నేరాల దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన భద్రతను అందించవచ్చని డా. ఎం. రమేష్ తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, సెంట్రల్ మానిటరింగ్, డీవీఆర్ నుంచి ఎన్‌వీఆర్ వ్యవస్థకు మార్పు ద్వారా నేరాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని, తద్వారా నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో “నేను సైతం” కార్యక్రమాన్ని మరింత విస్తరించి, నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులతో అనుసంధానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతికత కలిసివస్తే సైబరాబాద్ కమిషనరేట్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

# తాగునీటికి చర్యలు

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నల్లగొండ (బిఎన్ఎస్): ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో తాగునీటి కొరత లేకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.. ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి హాస్టళ్లు, గ్రామపంచాయతీలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వ్యవసాయ కేంద్రాలను పరిశీలించాలని, తగినీటి ఇబ్బందులపై నివేదికలు సమర్పించాలని అన్నారు.. 8 జిల్లా కలెక్టరేట్ లో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో నిర్వహించినసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తగు నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లు, ప్రైవేటు బోర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేపడుతూ... ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధంగా ఉంచూకోలని సూచించారు.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై మాట్లాడుతూ... గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.. క్షేత్రస్థాయిలో కూడా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని, ఆహారం మరియు తాగునీటి నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పుపై అవగాహన కల్పించాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని అన్నారు..

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ఓటర్ జాబితా

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం

- 31 వ తారీకు లోగా బీజేపీ సానుభూతి ఓటర్ల ఎన్యూమరేషన్...
- రాష్ట్ర SIR కన్వీనర్ మర్రి శశిధర్ రెడ్డి
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

మియాపూర్ భూమి బ్యాంక్వేట్ హాల్ లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి వర్యులు మర్రి శశిధర్ రెడ్డి గారు జోన్ 3 ఇంచార్జి ఇంద్రసేన్ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్, రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ బాల్దా అశోక్, మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేశవ రావు, జిల్లా ఇంచార్జి ఆలే భాస్కర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఎల్.ఏ 1 మాణిక్ రావు గార్లు SIR కార్యక్రమం లో బీజేపీ బి.ఎల్.ఏ చేపట్టవలసిన కార్యాచరణ పై దిశా నిర్దేశం చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఎల్.ఓ లతో పాటు మన బీజేపీ పార్టీ బి. ఎల్. ఏ లు వారికి అందుబాటులో ఉంటూ బాగా పనిచేస్తున్నారని కొనియాడారు,

ఇప్పటి వరకు కొండాపూర్ 43.15 శాతం,లింగంపల్లి 43.38 శాతం, భారతి నగర్ 45.12 శాతం, గచ్చిబౌలి 44.61 శాతం, మాదాపూర్ 43.64 శాతం, చందా నగర్ 45.79 శాతం, మియాపూర్ 41.95 శాతం, హాఫీజ్ పేట్ 42.35 శాతం, హైదర్ నగర్ 44.01 శాతం , ఆల్విన్ కాలనీ 43.53 శాతం , వివేకానంద నగర్ 45.48 శాతం , పాపిరెడ్డి నగర్ 43.07 శాతం అంటే మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు 44 శాతం 3,37,887 లక్షల ఓటర్లు ఎన్యూమరేషన్ ఫామ్ అధికారులకు అందజేయడం జరిగిందని దీని వెనక మన బీజేపీ బి.ఎల్.ఏ ల కృషి చాలా ఉందన్నారు, అలాగే మన బి.ఎల్.ఏ లు ఈ నెల 31 లోగా మనకు సపోర్టర్స్ ,మన బీజేపీ సానుభూతి ఓటర్లు ఎవరైనా ఉంటే వాళ్ళతో ఎన్యూమరేషన్ ఫార్మ్స్ పూర్తి చేయించి అధికారులకు అందచేయాలన్నారు, ఒకే ఇంట్లో ఉంటున్న ఫ్యామిలీ వేరే వేరే బూత్ లలో ఉన్న ప్రతి ఓటు ఆగస్టు 3 తర్వాత నుండి ఫామ్ 8 ద్వారా అదే బూత్ లో వచ్చేలా చేయించాలని, మనకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా వచ్చిన తర్వాత నుండి కొత్త ఓటర్లు 18 సంవత్సరాల పైన వారికి ఓట్లు నమోదు చేయించాలని, మన బీజేపీ సానుభూతిపరులుగా ఉన్న వారికి ఫామ్ 8 ద్వారా ఓటర్లు మన శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలోకి ఓట్లు మార్చుకునేల ఒప్పించాలని తెలిపారు, ప్రతి రోజు బి.ఎల్.ఏ లు వారి బి.ఎల్.వో వద్ద నుండి ఈరోజు ఎన్ని ఫామ్స్ రిటర్న్



వచ్చాయి, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయో తెలుసుకుని నాయకులకు అందజేయాలన్నారు, నాయకులు, కంటేస్టేడ్ కార్పొరేటర్లు,పోటీ చేయాలనుకునే ప్రతి ఒక్కరూ మీ డివిజన్ల లో బి.ఎల్. ఏ లకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలన్నారు, బి.ఎల్.ఏ లు లేని బూత్ లలో మన నాయకులు , కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టి తిరగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి ,అశోక్ కురుమ, అజిత్ ,కేశవరావు, మాణిక్ రావు ,అనిల్ గౌడ్, భాస్కర్ రెడ్డి, పద్మ, వసంత్ యాదవ్, రామరాజు, సీతారామరాజు, విజయేందర్ ,తదితరులు పాల్గొన్నారు

# నిర్వాసితుల పట్ల ఉదాసీనత తగదు

## : సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య




బిఎన్ఎస్, కుక్కునూరు: పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న కుక్కునూరు మండలంలోని నిర్వాసితుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని కుక్కునూరు మండల సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ఈ ప్రాంత నిర్వాసితులకు సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో నిర్వాసితులను వారికి కేటాయించిన ఇళ్లకు తరలించకుండానే ఇళ్ల సర్వే ప్రక్రియ కూడా తాడ్వాయి, చల్లావారిగూడెం వంటి పునరావాస కేంద్రాల్లో నమోదు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేసిన తల్లికి వందనం పథకంలో ముంపు విద్యార్థుల వివరాలు పునరావాస కేంద్రాల్లోనే పేర్కొనడం విడ్డూరమని లక్ష్మయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిర్వాసితుల తరలింపు విషయంలో పూర్తి విధివిధానాలు పేర్కొనకుండా అన్యాయం చేయడం సరి కాదన్నారు. ఒకే ప్రాజెక్టు ముంపులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతకు ప్యాకేజీ వర్తింపులో కటాఫ్ తేదీ 2022గా పేర్కొన్నారని, ఏలూరు జిల్లాలో మాత్రం 2017గా అమలు చేయడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కుక్కునూరు మండలంలో నిర్వాసితులు పడుతున్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని లక్ష్మయ్య డిమాండ్ చేశారు.




# ఆలమూరు ఎర్రకాలనీ శివారులో గడ్డివాముకు అగ్నిప్రమాదం

## అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలు అదుపు, ప్రమాదం నుంచి తప్పిన భారీ నష్టం

ఆలమూరు (బిఎన్ఎస్)జూలై: 22కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం ఎర్రకాలనీ శివారులో ఏటి గట్టు సమీపంలో బుధవారం తెల్లవారుజామున గడ్డివాముకు అగ్నిప్రమాదం సంభవించింది. మండపేట అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ఆలమూరు గ్రామానికి చెందిన సూరపురెడ్డి పెద్ద సత్యనారాయణకు చెందిన సుమారు 5 ఎకరాల గడ్డివాములో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ కాల్చి నిర్లక్ష్యంగా పడేయడం వల్ల మంటలు వ్యాపించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాత్రి 2:30 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందడంతో మండపేట అగ్నిమాపక కేంద్రం నుంచి సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అదేవిధంగా ఆలమూరు పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.అగ్నిప్రమాదం కారణంగా గడ్డివాముకు సుమారు రూ.20 వేల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు. ప్రజలు పొగ త్రాగిన తర్వాత సిగరెట్ పీకలను నిర్లక్ష్యంగా పడేయకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా మంగళూరు గేటు జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ధర్నా



బిఎన్ఎస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజాంసాగర్: ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఇతర పార్టీ నాయకుల అరెస్టును నిరసిస్తూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో నిజాంసాగర్ మండలం ఎన్‌హెచ్-161 మగ్గూర్ గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని అణిచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మం కాంతారావు కామారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఏలే మల్లికార్జున్ పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, నవీన్ కుమార్,ఇమ్రోజ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.